

# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

డిసెంబర్ 11-17, 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 42 | పేజీలు : 10


# ఆవిష్కరణలతో సంపద సృష్టించండి

- యువత విజయం సాధించకుంటే... దేశం విజయం సాధించలేదు
- ప్రపంచ అవకాశాలను వినియోగించుకోండి
- లక్ష్యాన్ని చేరే వరకూ విశ్రమించకండి
- సొంతంగా ఎదగాలనే కసి ప్రతి విద్యార్థికి ఉండాలి
- మేము దేశానికి ఖ్యాతి తేగలం అని నిరూపించండి
- ఏయూ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో
- ఐటీ దిగ్గజం ఎన్ ఆర్ నారాయణమూర్తి యువతకు దిశా నిర్దేశం





ప్రపంచ ఐటీ దిగ్గజాల్లో ఇన్ఫోసిస్ అధినేత ఎన్.ఆర్.నారాయణమూర్తి ఒకరు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని కొత్త పుంతలు తొక్కించడం ద్వారా ఆయన ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఐటీ సెక్టార్‌గా నిలిచారు. తన అకుంఠిత దీక్ష, విలువలతో కూడిన వ్యాపార ప్రయాణంలో ఆయన సాధించిన ఘనతలెన్నో. ఇండియాలో ఆయన స్థాపించిన టెక్ సామ్రాజ్య ఖ్యాతి వెలకట్టలేనిది. అంతటి ఖ్యాతి ఘడించిన టెక్ దిగ్గజాన్ని ఏయూ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి తీసుకురావడం ద్వారా ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అలుమ్నికి తన మార్కు ప్రోత్సాహాన్ని అందించారు.

ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆవిష్కరణలతో యువత సంపద సృష్టించాలని ఇన్ఫోసిస్ అధినేతన ఎన్.ఆర్ నారాయణమూర్తి అన్నారు. డిసెంబర్ 17న జరిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సమావేశానాకి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించారు. సొంతంగా ఎదగాలనే కసి ప్రతి విద్యార్థిలోనూ ఉండాలన్నారు. యువత ఆవిష్కరణల కోసం దేశం ఎదురు చూస్తుందన్నారు. ప్రపంచంలో సూపర్ పవర్‌గా ఇండియా ఎదుగుతుందన్న ఆయన ఇక్కడ అద్భుతమైన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

-వివరాలు 2లో



# లక్ష్యమే తొలిమెట్టు



- ఏయూలో డ్రీమ్ వాల్ ప్రారంభంలో ఇన్‌ఫోసిస్ అధినేత నారాయణమూర్తి
- సక్సెస్ స్టోరీలు తెలుసుకొని స్ఫూర్తి పొందాలని విద్యార్థులకు సూచన
- యువ లక్ష్యాలపై దిశా నిర్దేశం
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన డ్రీమ్‌వాల్ కాన్సెప్ట్



స్వతంత్రానికి పూర్వం ఆంధ్రా యూనివర్సిటీ సైనికులు షూటింగ్‌కు వాడే గోడ (కాల్పుల గోడగా పిలిచే వారు) ప్రస్తుతం డ్రీమ్ వాల్(కలల గోడ) గా రూపాంతరం చెందింది. దశాబ్దాలుగా ఆంధ్రా యూనివర్సిటీలో 1930నాటి బేర్ ఇటుక గోడ భవనాల నుండి స్పష్టంగా కనిపిస్తుంది. ఏ క్లాస్ రూమ్ నుంచి చూసిసా ఈ గోడ(డ్రీమ్ వాల్) స్పష్టంగా కనిపించే విధంగా రూపాంతరం చెందింది. కూల్చి వేతకు దారి తీసే ఈ గోడను ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆలోచనలతో డ్రీమ్ వాల్‌గా రూపాంతరం చెందింది. అధికారుల ఆలోచనలకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియ జేశారు. లేకపోతే పురాతనమైన ఈ గోడ కూల్చివేతకు గురయ్యేది.

**ఏయూ న్యూస్, డిసెంబర్ :** మనం నిర్దేశించుకున్న లక్ష్యమే మన విజయంలో తొలి మెట్టుగా నిలుస్తుందని ఇన్‌ఫోసిస్ వ్యవస్థాపకుడు ఎన్ ఆర్ నారాయణమూర్తి అన్నారు. ఏయూ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొనేందుకు వర్సిటీకి వచ్చిన ఆయన కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం వద్ద ఏర్పాటు చేసిన డ్రీమ్ వాల్‌ను ప్రారంభించారు. ప్రపంచదేశాలలో ప్రముఖ సంస్థలను స్థాపించిన, నడిపిస్తున్న మహోన్నత వ్యక్తుల విజయ గాధలను ప్రతిబింబిస్తూ ఈ డ్రీమ్‌వాల్‌ను ప్రారంభించారు. ఈ డ్రీమ్ వాల్‌ను నారాయణమూర్తి ఏయూ ఉన్నతాధికారులతో కలసి ప్రారంభించారు. ఈ వాల్ ప్రముఖుల సక్సెస్‌ను సూచిస్తుందన్నారు. ప్రతి వ్యక్తి ఎదుగుదలకు తాను

-వివరాలు 2లో







# ఆవిష్కరణలతో సంపద సృష్టించండి

▶▶ మొదటి పేజీ తరువాయి



ప్రస్తుతం ఇండియా ప్రపంచానికి మోరల్ లీడర్‌గా వెలుగొందుతుందన్నారు. విలువలు కష్టపడే తత్వం భారతీయుల డి.ఎన్.ఎలోనే ఉందని ఆయన కొనియాడారు. సైన్స్, ఎకానమి, మెడిసన్లలో ఇండియాలో అద్భుత అవకాశాలు ఉన్నాయన్నారు. వాటిని అందిపుచ్చుకోవడానికి విద్యార్థులు సరికొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు చెయ్యాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థి తొలి రోజు తరగతి గదికి హాజరయ్యే ఆత్మ విశ్వాశంతోనే తన లక్ష్యాన్ని చేరుకొనే వరకూ నిలవాలన్నారు. కొత్త ఆవిష్కరణలతోనే పెద్ద ఎత్తున సంపద సృష్టించగలం అన్న విషాయాన్ని యువతు గుర్తుంచుకోవాలన్నారు. ప్రపంచ భవిష్యత్ మార్కెట్‌కు అనుగుణంగా ఆవిష్కరణలు జరిగినప్పుడే సంపద సృష్టించబడుతుందన్నారు. అలాంటి సంపద ద్వారానే మన దేశం ప్రపంచంలో శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా వెలుగుతోందన్నారు. యువత విజయం సాధించకుంటే... ఇండియా విజయం సాధించలేదన్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. అమెరికా పూర్వ అధ్యక్షుడు జాన్ కెనడీ అన్నట్లుగా దేశం మనకేమిచ్చింది అన్నది కాకుండా దేశానికి మనం ఏమిచ్చాం అనే లక్ష్యంతో ప్రతి యువకుడు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పూర్వవిద్యార్థుల సంఘం విశిష్ట అతిథి అల్లూరి ఇంద్రకుమార్, వ్యవస్థాపక చైర్మన్ జి.ఎం రావు, కార్యదర్శి ఆచార్య మోహన వెంకటరామ్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ కుమార్ రాజా, ఏయూ పూర్వ విసీ బీల సత్యనారాయణ, ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత, ఏయూ రిజిస్ట్రార్ వి. కృష్ణమోహన్, వివిధ కళాశాలల ప్రిన్సిపల్‌లు, డీన్‌లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏసుపాదం, యు.రామకృష్ణ రాజులను అతిథులు సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

పూర్వ విద్యార్థి అంతర్జాతీయ పరిస్థితులు – ఇండియా పొజిషన్ అనే అంశాలను వివరించారు. ప్రపంచం మొత్తం



సాంకెతికత వైపు పయనిస్తుందన్నారు. దీన్ని అందిపుచ్చుకోవడం ద్వారా మాత్రమే ఇండియా సూపర్ పవర్‌గా ఎదుగుతుందన్నారు. డిజిటల్ లావాదేవీల్లో ఇండియా అగ్రస్థానంలో ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. యూరప్‌లో నెలకొన్న స్ట్రగుల్స్ కారణంగా సూపర్ పవర్‌గా ఎదుగుతున్న ఇండియాకోసం అద్భుత అవకాశాలు ఎదురు చూస్తున్నాయాన్నారు. ప్రపంచంలో ఇండియా నాలుగో స్థానంలో ఉన్న ఇండియా ఆర్థిక వ్యవస్థ మరింత శక్తివంతం కానుందన్నారు. ప్రపంచంలోని టాప్ 100 యూనివర్సిటీలో ఆంధ్ర విశ్వ విద్యాలయం ఒకటని కొనియాడారు. ఈ విశ్వ విద్యాలయంలోని విద్యార్థులు అంతర్జాతీయంగా నిలపడమే తమ లక్ష్యమన్నారు. 2025లొ ఏయూ వందేళ్ల సంబరాలకు అందరూ సిద్ధం కావాలన్నారు.

సాంకేతిక ఆవిష్కరణలకు హబ్‌గా ఆంధ్ర విశ్వ విద్యాలయాన్ని తీర్చిదిద్దు తున్నట్లు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి వివరించారు. 34 స్టార్టప్‌లు ఏయూ నెలకల్పామన్నారు. ఇందులో 17 స్టార్టప్‌లు కేంద్ర, రాష్ట్ర సహాకారంతో నెలకొల్పడం జరిగిందన్నారు. ఏయూ, అవంతి సంయుక్తంగా ఇంటర్‌నేషనల్ ఆక్వా పరిశోధనలు, వ్యవసాయంపై విద్యార్థులకు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏయూ ఎంఎల్‌ఆర్ విభాగం పూర్వ విద్యార్థి, అవంతి సంస్థ అధినేత ఇంద్ర కుమార్ వర్సిటీకి



అందించిన రూ.10 కోట్లతో ఈ ట్రైనింగ్ సెంటర్ సేవలు అందిస్తుందన్నారు. దీంతో పాటు ఏయూలో నెలకొల్పిన పలు ఛైర్స్, ఇంక్యుబేషన్, స్టార్టప్ సెంటర్స్ వివరాలను వెల్లడించారు. ఏయూలో వెయ్యిమంది విదేశీ విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 49 దేశాల్లో ఏయూ పూర్వ విద్యార్థులు ప్రముఖ స్థానాల్లో ఉన్నారన్నారు. ఎన్‌హెచ్‌ఆర్ ర్యాంకింగ్‌లో ఏయూ ఫోర్త్ స్టార్ ర్యాంకింగ్ సాధించినట్లు వీసీ వెల్లడించారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని ఆవిష్కరణల దిశగా ఏయూను ముందుకు నడిపిస్తామన్నారు.

ఆంధ్ర విశ్వ విద్యాలయం విద్యార్థులను పారిశ్రామిక



వేత్తలుగా నిలిపేందుకు తమ వంతు సహకారం అందిస్తామని, అవంతి ఫుడ్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ సంస్థ అధినేత ఇంద్ర కుమార్ అన్నారు. ప్రస్తుతం శరవేగంగా మార్పు చెందుతున్న సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా యువత అద్భుతాలు సృష్టించాలన్నారు. వారి కలలను నిజం చేసుకోవడంలో ఏయూ అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆర్థిక అవకాశాలను సృష్టించే అవసరాలను గుర్తించాలని ఏయూ పూర్వ ఉపకులపతి ఆచార్య బీల సత్యనారాయణ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక రంగాలలో అవకాశాలు నైపుణ్యం




కలిగిన యువత కోసం వేచి చూస్తున్నాయన్నారు. యువత రోల్ మోడల్‌గా నిలిచినప్పుడే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, దేశానికి చదువుకున్న సంస్థకు ఖ్యాతి లభిస్తుందని వివరించారు. డాక్టర్ సర్వేపల్లి, డాక్టర్ సీవీ రామన్, వెంకయ్యనాయుడు తదితర ప్రముఖులు ఏయూ పూర్వ విద్యార్థులుగా అవకాశాలను అందిపుచ్చుకొని ఎదిగిన తీరును యువతకు వివరించారు.





# లక్ష్యమే తొలిమెట్టు

▶▶ మొదటి పేజీ తరువాయి

నిర్దేశించుకున్న లక్ష్యమే కీలకమన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యం సరైనది ఐనప్పుడు తనకు తొలి విజయం దక్కినట్టే అన్నారు. విలువలతో కూడిన ఎలాంటి




కష్టానికైనా ఖచ్చితంగా సక్సెస్ లభిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో సక్సెస్ సాధించిన రతన్ టాటా, లారీ ఎల్లిసన్, అలెన్ ట్యూరింగ్, సుందర్ పిచ్చాయ్, స్టీవ్ జాబ్స్ అజీమ్ ప్రేమ్‌జీ, సత్యనాదెళ్ల, ఎలాన్ మస్క్, మార్క్ జుకర్ బర్గ్, బిల్‌గేట్స్, బి.వి. మోహన్ రెడ్డి, శివనాడార్, వివిధ సంస్థల సిఇఓలు, శాస్త్రవేత్తల గురించి తప్పకుండా తెలుసుకోవా లన్నారు. ఈ డ్రీమ్ వాల్‌లో ఏర్పాటు చేసిన ప్రముఖుల చిత్రాలు వారి సక్సెస్‌కు చిరునామాగా నిలుస్తాయన్నారు. ఇదే యూనివర్సిటీ విద్యార్థిగా ప్రస్తానం ప్రారంభించి, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తగా ఎదిగిన జిఎంఆర్ ఇక్కడి విద్యార్థులకు

స్ఫూర్తిదాయకమన్నారు. జీఎంఆర్ లాంటి నిబద్దత కలిగిన పారిశ్రామిక వేత్తల స్ఫూర్తితో మరింత మంది ఏయూ విద్యార్థులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.

## ఆకట్టుకున్న డ్రీమ్ వాల్

కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం వద్ద ఏర్పాటు చేసిన డ్రీమ్ వాల్ పూర్త విద్యార్థుల సమ్మేళనానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అంతర్జాతీయంగా దిగ్గజ పారిశ్రామిక వేత్తల చిత్ర పటాలను ఈ డ్రీమ్ వాల్‌లో ఏర్పాటు చేశారు. ఈ వాల్ మధ్యలో ఏర్పాటు చేసి అద్దంలో విద్యార్థులు వారి ఫొటో చూసుకోవడం ద్వారా దిగ్గజ పారిశ్రామిక వేత్తలు చేరుకున్న లక్ష్యాలు నిర్దేశించుకొనే స్ఫూర్తి పొందే విధంగా ఈ ఏర్పాటు జరిగింది. విద్యార్థులు భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని, సిఈఓలుగా ఎదగాలనే స్ఫూర్తిని నింపే దిశగా ఈ డ్రీమ్ వాల్ ఏర్పాటు చేసారు. దీంతో విద్యార్థులు ఈ డ్రీమ్ వాల్ వద్ద ఫొటోలు తిసుకొనేందుకు ఉత్సాహం చూపించారు. ప్రపంచ దిగ్గజాలు ఒకే చోట చూసి తన్మయం చెందారు. సాంకేతిక వ్యాపార రంగాలలో వారు సాధించిన విజయ గాథలను గుర్తు చేసుకున్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు వారు సాధించాల్సింది. సమాజానికి అందించాల్సింది ఎంతో ఉందని ఈ వాల్ ద్వారా విద్యార్థులు అనుభూతి పొందారు.





# టెక్ దిగ్గజం... హైటెక్ వీసీ..!

### ఏయూ వీసీ పస్రాదరెడ్డి, ఇన్ఫోసిస్ అధినేత నారాయణమూర్తి భేటీ

### యువత మేధస్సు వినియోగంపై వీసీకి దిశా నిర్దేశం

### పబ్లిక్ డిమాండ్ గుర్తించాలి... ప్రొడక్ట్స్ మార్కెట్ చేయాలి

### ధర .. వేగం.. నాణ్యతలే వ్యాపారానికి ప్రామాణికం కావాలి

### ఈ దిశగా యువ ఆవిష్కరణలను ప్రోత్సహించాలని పిలుపు

### పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా యువతలో స్ఫూర్తి నింపేందుకు వీసీ అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చిన మూర్తి

**ఏయూ న్యూస్, డిసెంబర్ :** ఏయూ పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా ఐటీ దిగ్గజం ఎన్ఆర్ నారాయణమూర్తి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలూమ్ని అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రా యూనివర్సిటీ(ఏఏఏ) కార్యాయలంతో పాటు సమ్మేళనం ప్రధాన వేదికపైనా నారాయణమూర్తి, వీసీ ప్రసాదరెడ్డిల మధ్య భేటీ జరిగింది. ఏఏఏ కార్యాలయంలో జరిగిన భేటీలో ప్రస్తుత ప్రపం మార్కెట్ అవకాశాలు, యువ వనరుల వినియోగం అంశాలపై ఇరువురు చర్చించారు. యువతలో విలువలు శ్రమించే తత్వాన్ని పెంపొందిస్తూనే ఆవిష్కరణల దిశగా ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుత మార్కెట్ అవకాశాలు ధర... వేగం... నాణ్యతల ప్రామాణికంగానే ఆధారపడుతున్నాయన్నారు. ఈ దిశగా ఏయూ విద్యార్థులను సన్నద్ధం చేసి సాంకేతికతతో, సరికొత్త ఆలోచనలతో ముందుకు నడిపించాలంటూ దిశా నిర్దేశం చేశారు.

## ప్రధాన వేదికపై టెక్ దిగ్గజం.. హైటెక్ వీసీ భేటీ

డిసెంబర్ 17న జరిగిన 6వ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ముఖ్య అతిథి నారాయణ మూర్తిని వీసీ ప్రసాదరెడ్డి ప్రత్యేక ఇంట ర్వ్యూ చేశారు. ఈ సందర్భంగా టెక్ దిగ్గజం నారాయణమూర్తి, ఇంజినీరింగ్ నేపథ్యం ఉన్న వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిల మధ్య ఆసక్తి కరమైన చర్చ జరిగింది. ప్రస్తుత గ్లోబలైజేషన్ నేపథ్యంలో అంతర్జాతీయంగా ఉన్న అవకాశాలు విద్యార్థుల ఆకాంక్ష లకు అనుగుణంగా వారి మదిలో నెలకొన్న పలు సందేహాలను వీసీ ప్రసాదరెడ్డి నారాయణమూర్తి ముందు ఉంచారు. వాటికి అనుభవ పూర్వకమైన సమాధానాలు ఇవ్వాలని సూచించారు.



**వీసీ : సమాజంపై ఉన్నత విద్య ప్రభావం గురించి మీ ఆలోచనలుఏమిటి, మారుతున్న కాలంలో విశ్వవిద్యాలయం యొక్క కీలక పాత్ర ఏమిటి ?**



**నారాయణమూర్తి :** ఉన్నత విద్యా ప్రభావం సమాజంపై చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే విద్య విలువలను, సమాజం పట్ల, దేశంపట్ల గౌరవాన్ని పెంచేదిగా ఉండాలి. విద్యార్థి చిన్నతనం నుండి పరిశీలనాత్మకంగా చూసే గుణాన్ని అలవాటు చేసుకోవాలి. అప్పుడే కొత్త ఆలోచనలకు, ఆవిష్కరణలకు భీజం పడుతుంది. అందుకు అనుగుణంగా యూనివర్సిటీలు విద్యా సంస్థలు వారిని ప్రోత్సహిస్తే సరికొత్త ఆవిష్కరణలు ఆవిష్కృతమౌతాయి. ఇలాంటి ఆవిష్క రణల కోసమే ప్రస్తుతం అంతర్జాతీయ సమాజం ఎదురు చూస్తుంది.

**వీసీ : మీరు ప్రపంచంలో చాలా దేశాలు తిరిగారు. యూనివర్సిటీల్లో అల్యుమ్ని సహకారం ఎలా ఉంది. వారి ఆల్మామ్యాటర్ ద్వారా దేశాల ఆకాంక్షకు సహకరించడానికి ఉత్తమ గ్లోబల్ యూనివర్శిటి పూర్వ విద్యార్థుల అభ్యాసాలు ఏమిటి?**

**నారాయణమూర్తి :** నేను ప్రపంచ వ్యాప్తంగా అనేక విశ్వవిద్యాల యాలను సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా జపాన్‌లోని టోక్యో యూనివర్సిటీతో పాటు, ఐఐటీ అహ్మదాబాద్ యాజమాన్యాలు పనితీరు, నిర్ణయాలు నాకు నచ్చాయి. టోక్యో యూనివర్సిటీ గవర్నింగ్ బాడీలో 90 శాతం అలుమ్ని సభ్యులే ఉన్నారు. చాలా ఏళ్లుగా ఆ యూనివర్సిటీ ఈ విధానాన్ని అనుసరిస్తుంది. దీంతో ఆ విశ్వ విద్యాలయంపై వారికున్న మమకారం, నిబద్ధత కారణంగా ఆ యూనివర్సిటీ లభివృద్ధికి వారంత ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఐఐఎం అహ్మదాబాద్ విసయంలోనూ ఇదే ప్రధానాంశంగా ఉంది. విద్యార్థులకు కావలసిని అవసరాలు, అవకాశాలను గుర్తించి వారు నిర్ణయాలు చేయడం ద్వారా ఆయా సంస్థలు అభివృద్ధిలో పురోగమిస్తున్నాయి. ఇలాంటి విధానం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కూడా ఉంటే బాగుంటుంది. విద్యార్థులను సరికొత్త ఆలోచనలు, ఆవిష్కరణల దిశగా ఆంధ్ర విశ్వ విద్యాలయం ప్రోత్సహిస్తున్న తీరు, అందుకు అవలంభిస్తున్న మెథడాలజీ అద్భుతంగా ఉన్నాయి.

**వీసీ : ప్రస్తుతం విద్యార్థులంతా కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోర్సులను ఎంచుకోవడం ఒక ట్రెండ్‌గా మారింది. దీని ఫలితంగా మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్, వంటి కోర్సులో చాలా కళాశాలల్లో సీట్లు భర్తీకాని పరిస్థితి ఉంది. ఇటువంటి విషమ పరిస్థితి ఎదురవుతున్న తరుణంలో ప్రస్తుత తరానికి మీరు అందించే సమ్మునతమైన సలహా ఏమిటి?**

**నారాయణమూర్తి :** కెమికల్, ఎలక్ట్రానిక్స్, పెట్రో కెమికల్ అన్ని రంగాలలోనూ అద్భుతమైన అవకాశాలు ఉన్నాయి. మన ఆలోచనలు, ఆవిష్కరనలే ట్రెండ్‌ను సృష్టిస్తాయి. ఒక పక్క సాంకేతిక వైపు మనం పరుగులు తీస్తున్నప్పటికీ ఇండియా 50శాతం జీడీపీని వ్యవసాయం ఆధారంగానే సాధిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా లక్షల కోట్ల సంపదలు సృష్టిస్తున్న అంశాలు వేరు వేరు రంగాలకు సంబంధించినవే. ఈ నేపథ్యంలో ఏవో కొన్ని కోర్సులు చేస్తేనే అవకాశాలు ఉంటాయనేది అపోహ మాత్రమే. ఆసక్తి ఉన్న రంగం ఏదైనా యువత కొత్తదనం, ఆలోచనలు, ఆవిష్కరణలపై దృష్టి పెడితే విజయాలు సాధ్యమవుతాయి.

**వీసీ : విద్యార్థులు తమ జీవితానికి సంబందించిన కలల్లో పెద్దగా ఆలోచించేలా చేయడానికి మీరు కలల గోడను ఆవిష్కరించారు. దీనికి ధన్యవాదాలు ఇది ప్రపంచలోనే ప్రత్యేకమైన భావన ఇప్పుడు విద్యార్థులు విజయానికి రహస్య మంత్రాలు ఏమైనా ఉన్నాయో లేదో మీనుండి కనుక్కోమని అడుగుతున్నారు ?**

**నారాయణమూర్తి :** సక్సెస్ అనేది ఒక్క రోజులో వచ్చేది కాదు. ఎడతెరిపిలేని కష్టం, ఎంచుకున్న పనిలో ప్రతి రోజు సాధించే పురోగతి సక్సెస్‌ను నిర్దేసిస్తాయి. సొంతంగా ఎదగాలనే కసి, గ్రాండ్ విజన్‌తో కూడిన లీడర్ షిప్ ఉంటే ఎవరికైనా సక్సెస్ సాధ్యమవుతోంది. డ్రీమ్ వాల్ కాన్సెప్ట్ యువతను ఉత్తేజ పరిచేదిలా ఉంది. ఐతే ప్రతి డిపార్ట్‌మెంట్‌కు ఒక డ్రీమ్ వాల్ ఉండాలి. ఆ విభాగానికి చెందిన అంశంపై ప్రపంచ వ్యాప్త గుర్తింపు పొందిన వారిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి. ఆ దిశగా పయనించినపుడే సమాజానికి రోల్ మోడల్‌గా నిలుస్తామనే విషయాన్ని విద్యార్థులు తెలుసుకోవాలి.



## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

డిసెంబర్ 17న బీచ్ రోడ్డులోని ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్ హాల్‌లో ఆరవ అలుమ్ని వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏయూ సంగీత, నాట్య విభాగం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, ఆలపించిన గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సుమారు 3 గంటల పాటు సాగిన ఈ కార్యక్రమం ఆహుతులను ఆకట్టుకుంది. ముఖ్య అతిథులుగా హాజరైన ఇన్ఫోసిస్ అధినేత ఎన్.ఆర్.నారాయణమూర్తి, జీఎంఆర్ అధినేతి జి. మల్లికార్జున రావు కళాకారులను అభినందించారు.











# గ్లోబల్ యూనివర్శిటీగా ఆంధ్ర విశ్వవిద్యాలయం

## 49 దేశాల నుంచి వెయ్యి మంది విదేశీ విద్యార్థులు
## శతాబ్ది ఉత్సవాలకు సన్నాహాలు
## దేశ విదేశాల్లో పూర్వ విద్యార్థులతో సమావేశం



ఏయూ న్యూస్, డిసెంబర్ : గ్లోబల్ యూనివర్శిటిగా ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రముఖ స్థానంలో ఉందని ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.డి.డి. ప్రసాదరెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో పూర్వవిద్యార్థుల సమ్మెళనం (వెవ్స్ 2022) ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు ఎన్. ఆర్. నారాయణమూర్తి హాజరయ్యారు. ఈసందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయం చదివిన విద్యార్థులు శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, సాంకేతిక నిపుణులు, పరిశ్రమల కెప్టెన్లు, బ్యూరోక్రాట్లు న్యాయ మూర్తులు, పార్లమెంట్ సభ్యులు, కవులు, కళాకారులు, నవలా రచయితలు, వివిఎస్‌ఎం, ఎవిఎస్‌ఎం, నుండి ఆర్మీ, నావీ, ఎయిర్ ఫోర్స్ ఇలా ఎంతో మంది ప్రముఖ భవితవ్యాన్ని తీర్చిదిద్దిన ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థులకు హృదపూర్వ స్వాగతం తెలియజేసారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం సమాజ అవసరాల పట్ల స్థిరంగా ప్రతిస్పందిస్తుందని నిరూపించబడిందని, దేశంలోని ప్రముఖ ఇనిస్టిట్యూట్‌లలో ఒకటిగా అవతరించే మార్గంలో వేగవంతమవుతోందని డేటా సూచిస్తుందని, మానవ వనరులను ఉత్పత్తి చేయడంలో సామాజికంగా సంబంధితంగా పరిశ్రమలకు సిద్ధంగా ప్రపంచ వ్యాప్తంగా అనుసంధానించబడిన కమ్యూనిటీలకు మద్దతు ఇవ్వడంలో వర్శిటి చూపిన అంకిత భావం అభిరుచిని ప్రతిబింబించేలా ప్రత్యేకంగా గత రెండు సంవత్సరాలుగా అబివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. మేక్ ఇన్ ఇండియా ఉద్యమ స్పూర్తితో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ఆవిష్కార విధానాలను వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి ఐపిఆర్ విధానాలను ఏర్పాటు చేయడానికి ప్రాధాన్యత ఇవ్వబడిందన్నారు. ఈ ప్రక్రియలో తాము భౌతిక మౌళిక సదుపాయాలలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఇంజనీరింగ్, సైన్స్ ఫార్మశీని కల్గి ఉన్న అన్ని సమాచారంతో ఇన్నోవేషన్ ఎకోసిస్టిమ్స్ ను సృష్టించారు. అలాగే ప్రోటోటైప్ ల్యాబ్ లు పేటెంట్‌లు అడ్వైజరీ మెంటరింగ్ ఫైనాన్షియల్ లీగల్, కాంప్లియెన్స్ తో సహా వాణిజ్యీకరణకు ప్రోటోటైప్ చేయడానికి అవసరమైన సపోర్ట్ సిస్టమ్ లతోపాటు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుంది. అ-హబ్ పేరుతో ఒక టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ (టిఐహెచ్) గతంలో గాంధీభవన్ లోకేషన్ లోని ఇంజనీరింగ్ కళాశాలలో సెక్షన్‌లో ఎనిమిది కంపెనీలు స్థాపించడం జరిగింది. అనంతరం 34 స్టార్టప్‌లు అభివృద్ధి సాదించింది. ఆలాగే ఐఓటి, ఎంఐ కోసం నాస్కామ్ సిఓఇ భారత ప్రభుత్వం, ఎపి నుంచి నిధులతో ఏర్పాటు చేసాం, 17 స్టార్టప్‌లను ఇంక్యుబేట్ ఆయ్యాయి. అవంతి, ఏయూ సంయుక్తంగా స్కిల్ డెవలప్ మెంట్ ఆక్వా వ్యవసాయానికి సంబందించిన నైపుణ్య శిక్షణ అందించడానికి ఏర్పాటు చేయబడింది. డిఎఫ్‌ఆర్‌ఎల్ మైసూర్, ఎపి ఫుడ్ సోసైటీ సహాకారంతో ఏయూ సైన్స్ భవన్ లో జెన్నిబర్ ఫుడ్ ప్రాసెసింగ్ టెస్టింగ్ ఇంక్యుబేషన్ సెంటర్ సిద్దమవుతుంది. విశాఖ ఫ్రామాతో ఒక జెవి ఎలిమెంట్ రామ్‌కీ పేరుతో ఏర్పాటు అయింది. భారీ సదుపాయాలతో సైకాలజీ విభాగానికి దగ్గరగా ఉన్న ఈ భవనంలో కార్యక్రమాలను నిర్వహిస్తుందిని, ఏయూ హూమన్ జెనిటిక్స్ భవన్ తో ఆర్‌ఐఎన్‌ఎల్ మద్దతుతో బయో ఆర్బర్ పేరు తో సెంటర్ ఫర్ మెడికల్ జెనెటిక్స్ స్థాపించడం జరిగిందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తెలిపారు. కెనడాకు చెందిన పూర్వవిద్యార్థులు నాల్గు పేటెంట్లను సృష్టించిన యువ వ్యాపారవేత్తలను ప్రోత్సహించడానికి లైఫ్ సైన్సెస్ జువాలజీ విభాగంలో టిసిఎబిఎస్-ఇ అనే స్టార్టప్ సదుపాయాన్ని ప్రారంభించామన్నారు. సెయింట్ లూక్స్ సౌండ్ ఇంజనీరింగ్‌లో నైపుణ్య కోర్సులను అందించడానికి, సంగీతం థియేటల్ లో స్టార్టప్‌ల ను ప్రోత్సహించడానికి ప్రపంచ స్థాయి డాల్బీ అట్మోస్, డిజిటల్ సౌండ్ ఎంగ్జిప్లాట్ ఫారమ్, ప్రపంచ స్థాయి స్టూడియోను ఏర్పాటు చేస్తోంది. ఇనిస్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఐఐసి ఎయులో ఎంహెచ్‌ఆర్‌డి చోరవ ఉన్నత విద్యా సంస్థలలో హెచ్‌ఇలు విద్యార్థులు, అద్యాపకులలో ఆవిష్కరణల సంస్కృతిని పెంపోందిండడానికి స్థాపించబడింది. ఈ ఏడాది నాల్గు స్టార్ ర్యాంకింగ్‌లు కూడా అందుకున్నాం. ఎన్‌ఇపి 2020 అనుగుణంగా 230 అనుబంధ కళాశాలలతో సహా అన్ని గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లు ఎంబెడెడ్ ఇంటర్న్‌షిప్ తో అనుసంధానించబడ్డాయన్నారు. స్థానిక పరిశ్రమలు, వ్యాపార సంస్థలు కళాకారులు, క్రాఫ్ట్ వ్యక్తులు ఆడిటింగ్ చట్టపరమైన సంస్థలతో ఇంటర్న్‌షిప్ కోసం అవకాశాలు అందించామన్నారు. ఐఐఎం వైజాగ్ తో కలిగి పనిచేసి ఎన్‌ఇపి 2020 లో ఊహించిన విధంగా మల్టీ ఎంట్రీ, మల్టీ ఎగ్జిట్ మోడ్ లో ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ఓరియంటేషన్ తో ఇంటిగ్రేటెడ్ మేనేజ్ మెంట్ ప్రోగ్రామ్‌లను అందించే స్కూల్ ఆంఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ అనే నూతన కళాశాల ప్రారంబించామన్నారు. ఆలోచనల ప్రవాహాన్ని సులభతరం చేయడానికి ఫలితాలు పరిశ్రమలకు అందించడం జరుగుతుందని, ఇంధన పరిశోధన మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. పూర్వ విద్యార్థుల మద్దతును ఉపయోగించి మిషన్‌మోడ్ లో విశ్వవిద్యాలయ పరిశ్రమ అనుసంధానాలు చేస్తున్నామన్నారు. పరిశ్రమ అనుసంధానం, సురక్షిత ప్రాయోజిత పిహెచ్‌డి ల కోసం ఇండస్ట్రీ ఔట్రీచ్ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని, ఫెలోషిప్‌లు పరిశోధనా కేంద్రాలను స్థాపించబడి పరిశోధన చైర్స్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఐఓసిఎల్ -3 రీసెర్చ్ చైర్ లను ఏర్పాటు చేసిందని, ఆర్‌ఐఎన్‌ఎల్-2 రీసెర్చ్ చైర్స్, జి.ఎం.ఆర్ -1, సింబాయిసిస్ టెక్- 1, కుమార్ రాజా ఇన్‌ఫ్రా- 1, మ్యాప్ ఎవిన్యూస్ -1, యుఎస్‌ఎ -2 చైర్ లు ఏర్పాటు చేయగా వాటిలో unyte inc-1, చైర్ అలాగే Leo force inc-1 ఏర్పాటు చేసిందని, పల్స్ గ్రూప్ -1 చైర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భారత ప్రభుత్వం నుంచి ఐపిఆర్ -1 చైర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ - 1 చైర్ ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 15 చైర్స్ ఆంధ్రవిశ్వవిద్యాలయం లో ఏర్పాటు చేసిన ఘనత సాదించామన్నారు. ఈనెపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సూచనలు మేరకు వర్సిటిలో ఈ చైర్ ప్రోఫెసర్లు వివిధ సంస్థలతో ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న విశ్వవిద్యాలయాల్లో ప్రథమ స్థానంలో నిల్చామన్నారు. ప్రతిభావంతులైన అంతర్జాతీయ విద్యార్థులను ఆకర్షించడానికి ఏయూ పర్యావరణ వ్యవస్థలోకి మారడానికి ఇనిస్టిట్యూట్ అంతర్జాతీయ వ్యవహారాలపై లోతైన దృష్టిని కేంద్రీకరించిందన్నారు. ఏయూలో 49 దేశాలనుంచి అంతర్జాతీయ విద్యార్థులు సంఖ్య వెయ్యి మందికి చేరిందన్నారు. ఇంజనీరింగ్, సైన్స్, ఆర్ట్స్, లా తదితర కోర్సుల్లో విదేశీ విద్యార్థులకు అడ్మిసన్స్ కల్పించామన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ అందించే సంస్థలు ప్రభుత్వ కళాశాలలు, నగరంలోని రీసెర్చ్ ల్యాబ్‌లు, సమీపంలోని జాతీయ విశ్వవిద్యాలయాలు, స్థానికంగా అందుబాటులో ఉన్న వివిధ సంస్థలు, పరిశ్రమల రిటైర్డ్ సీనియర్ ఫ్యాకల్టీతో సహా ఇంటర్ డిసిప్లీనరీ రీసెర్చ్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ట్రాన్స్ డిస్ప్‌రీసెర్చ్ హబ్ స్థాపించబడిందన్నారు. విశ్వవిద్యాలయం గ్రీన్ క్యాంపస్ గా తయారు చేయడం ఆనందంగా ఉందన్నారు. నెల క్రితం నిర్వహించిన పర్యావరణ ఆడిట్, వర్షపు నీటి సేకరణ, పునరుత్పాదక శక్తి, గాలి నాణ్యత సూచిక, జీవవైవిధ్యం కోసం నిర్ధేశించిన ప్రమాణాలకు పూర్తి అనుగుణంగా సెవెన్ స్టార్ ర్యాంకింగ్ తో ఆంధ్రవిశ్వవిద్యాలయం నిలిచిందన్నారు. విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పరిశ్రమల తో అకడమిక్ ఈవెంట్‌లు, పరస్పర అవగాహనలు, వర్శిటిలో వివిధ కార్యక్రమాలు పై వారం వారం ఏయూ లుక్స్ పేరుతో సెల్ ఏర్పాటుచేసి వర్సిటిలో విభాగాలకు అందు బాటులోకి తెచ్చామన్నారు. వర్సిటిలో జరిగే సదస్సులు, ఎచీవ్ మెంట్లు ఎప్పటికప్పుడు ఏయూ లుక్స్ లో ప్రచురించి విభాగాలు అభివృద్ధి కి తోడ్పాటు చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహాకారం, రాజ్యసభ సభ్యులు వి. విజయసాయిరెడ్డి వారి సహాకారంతో పోలమాంబ జంక్షన్ 50 ఏళ్లుగా 2.8 ఎకరాల యూనివర్శిటి భూమిని అక్రమంగా ఆక్రమణలు చేసారని ఈ భూములు వెనక్కి రప్పించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా రాజ్యసభ సభ్యులు వి. విజయసాయిరెడ్డి వర్సిటికి చేసిన సహాకారం మరువలేనిదని సమావేశంలో వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి అభినందనలు తెలిపారు. వర్సిటికి వెనక్కి రప్పించిన ఈ భూమి విలువ సుమారు 300 కోట్ల రూపాయలు ఉంటుందన్నారు. మనం తీసుకునే నిర్ణయాలకు మార్గనిర్ధేశం చేస్తుందని, సేవ చేసే కమ్యూనిటీలకు నిబద్దతను ప్రతిబింబిస్తూ గత రెండేళ్లలో అభివృద్దికి కృషి చేసామన్నారు. పూర్వ విద్యార్థులకు, మార్గదర్శకత్వం దాతృత్వం ద్వారా తదుపరి తరం నాయకులను అభివృద్ధి చేయడంలో సహాకరించాలని సూచించారు. క్రమశిక్షణతో కూడిన కార్యక్రమాలు విద్యాపరంగా ప్రథమ స్థానంలో ఉంటాయన్నారు.











# వడి వడిగా... కలివిడిగా..!

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆంధ్ర యూనివర్సిటీని హైటెక్ స్థాయిలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. అటువంటి వైస్ ఛాన్సలర్‌కు అంతర్జాతీయ టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి తోడైతే... వీరిద్దరి కలయిక ఊహించుకుంటే... ఏయూ స్థాయి మరింత పురోగతి సాధిస్తుంది. డిసెంబర్ 17న టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి, ఏయూ పూర్వ విద్యార్థి, జీఎంఆర్ విద్యాసంస్థల అధినేత జీఎం రావు ఏయూను సందర్శించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఏయూ మొత్తం కలియ తిరిగారు. దీంతో ఒక్క సారిగా ఏయూలో పండుగ వాతావరణం నెకొంది.



ఉదయం 9 గంటలకు ఏయూ పరిపాలనా విభాగం వద్ద ఎన్‌సీసీ విద్యార్థులు సైనిక వందనంతో స్వాగతం పలికారు. అనంతరం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డితో కలసి, ఇన్ఫోసిస్ నారాయణమూర్తి, జీఎంఆర్ విద్యా సంస్థల అధినేత జీఎం రావులు సర్ కట్టమంచి రామలింగారెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కట్టమంచి రామలింగా రెడ్డి గురించి ఇన్ఫోసిస్ నారాయణమూర్తికి వివరించారు.



ఏయూ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్‌లో నార్త్ క్యాంపస్‌లో ఉన్న బీఆర్ అంబేద్కర్ ఆడిటోరియంను నాడు-నేడులో అధునీకరించారు. ఈ ఆడిటోరియంను ఇన్ఫోసిస్ అధినేతన ఎన్ ఆర్. నారాయణమూర్తి, జీఎంఆర్ అధినేత జి మల్లికార్జునరావుతో కలసి ప్రారభించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ వి.కృష్ణమోహన్, డాక్టర్ అంబేద్కర్ ఛైర్ ప్రొఫెసర్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్, స్టూడెంట్స్ అఫైర్ డీన్ ఆచార్య ఎన్.విజయమోహన్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.







అనంతరం కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగంలో ఏర్పాటు చేసిన డ్రీమ్ వాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి డ్రీమ్ వాల్ ఏర్పాటు ఉద్దేశాన్ని వివరించారు. ఈ డ్రీమ్‌వాల్ ప్రపంచ వ్యాప్తంగా ఘన విజయాన్ని సాధించి, ప్రముఖుల చిత్రపటాలు ఏర్పాటు చేశారు. వీరి మధ్యన ఒక ఫ్రేమ్‌లో మిర్రర్ అమర్చారు. దానికి ఎదురుగా ఒక దిమ్మ ఏర్పాటు చేశారు. రెండు మెట్లు ఎక్కి అక్కడ నుంచున్న వారి ఫొటో డ్రీమ్ వాల్‌లోని మిర్రర్ ఫ్రేమ్‌లో కనిపిస్తుంది. దీంతో వారు కూడా ప్రముఖుల సరసన చేరామన్న అనుభూతితో వారి స్ఫూర్తితో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్న ఉద్దేశంతో ఈ డ్రీమ్ వాల్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. నారాయణమూర్తి ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.



నేరుగా ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్‌కు వెళ్లారు. అక్కడ అక్కడ ఉన్న కంపెనీల గురించి, అవి సాధించిన ప్రగతి గురించి అడిగి తెలసుకున్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ 80 కంపెనీలకు పైగా ఉన్నాయని, వీటిలో 7 కంపెనీలు పూర్తి స్థాయి నైపుణ్యంతో బయటకు వెళ్లి కోట్లాది రూపాయల ప్రాజెక్టులు సాధించారని వివరించారు.

అనంతరం ఆచార్య ఇసరపు రవి అ-హబ్ గురించి, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా నారాయణమూర్తి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు.





ఇన్‌పోసిస్ కో ఫౌండర్ ఛైర్మన్ ఎన్.ఆర్.నారాయణ మూర్తి, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డితో కలసి అమెరికన్ కార్నర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అమెరికన్ కార్నర్ కన్వీనర్ డాక్టర్ అంబేద్కర్ ఛైర్ ప్రొఫెసర్ ఎం. జేమ్స్ స్టీఫెన్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమెరికన్ కార్నరల్‌లో ఇంత రవకూ జరిగిన పలు కార్యక్రమాల గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.




అనంతరం ఏయూ కాలేజి ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ఆఫీస్ ఆవరణలో ఉన్న జీఎంఆర్ అల్మ్ని కార్యాలయాన్ని సందర్శిం చారు. అక్కడ ఉన్న సమావేశ మందిరంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ వి. కృష్ణమోహన్, జీఎంఆర్ గ్రూప్స్ ఛైర్మన్, అల్మ్ని అసోసియేషన్ ఫౌండర్ ఛైర్మన్, డాక్టర్ జీఎం రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పూర్వ విద్యార్థులు ఆంధ్ర విశ్వ విద్యాలయానికి చేస్తున్న సహకారాన్ని వివరించారు. ఏఏఏ ఛైర్మన్ ఆచార్య బీల సత్యనారాయణ, సీఎండీ అవంతి ఫీడ్స్ సంస్థ అధినేత అల్లూరి ఇంద్ర కుమార్ డాక్టర్ కుమార్ రాజా, ప్రొఫెసర్ మోహన్ వెంకటరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఏయూ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్‌లో ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ సీమెన్ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ బ్లాక్-2లో పలు ప్రయోగ శాలలను ప్రారంభించారు. సీఎన్‌సి మెషిన్స్ ల్యాబ్, ఎన్.సి ప్రోగ్రామింగ్ ల్యాబ్, పరీక్ష, ఆర్టిఫైజేషన్ ల్యాబ్ వర్క్ షాప్ రోబొటిక్ ల్యాబ్ లను ప్రారంభించారు. ఏపీ ఎస్ఎస్‌డిసి సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ కన్వీనర్ ప్రొఫెసర్ పి. మల్లికార్జురావుతో ఇంట్రాక్షన్ నిర్వహించారు. ఈ సెంటర్ గురించి ఇన్ఫోసిస్ ఎన్.ఆర్ నారాయణమూర్తి , జీఎం రావులకు వివరించారు.














# ఏయూ సీమెన్స్ సెంటర్‌ను సందర్శించిన ఇన్ఫోసిస్ నారాయణమూర్తి



ఏయూ న్యూస్, డిసెంబర్ ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఎపిఎస్ఎస్‌డిసి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ని పూర్వవిద్యార్థుల వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు, ఎన్.ఆర్ నారాయణమూర్తి, చైర్మన్ డాక్టర్ జి.ఎం. రావు ఈనెల 17న ఉదయం సందర్శించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత, డైనమిక్ వైస్ ఛాన్సలర్, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సెంటర్ కన్వీనర్ ఆచార్య మల్లిఖార్జునరావు తెలియజేస్తూ విద్యాసంస్థలకు పరిశ్రమలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడమే కేంద్రం లక్ష్యంగా తెలిపారు. విద్యార్థుల ఆలోచనలతో ల్యాబ్ లోకి ప్రవేశించవచ్చుని అన్నారు. ఎన్. ఆర్ నారాయణమూర్తి అడిగిన ప్రశ్నలకు కన్వీనర్ వివరాలు తెలియజేసారు. తక్కువ భూ కక్ష్యలో ఉపగ్రహాన్ని నడిపేందుకు నూతన వైఖిరి సంకల్ప నియంత్రణ వ్యవస్థ అభివృద్ధి, క్యూరింగ్ కోసం కాంపాక్ట్ ట్రాన్స్‌క్రానియల్ మాగ్నెటిక్ స్టిమ్యులేషన్ పరికరం రూపకల్పనతో సహా కేంద్రం విజయగాథలను వివరించారు. కేంద్రం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రముఖులు అభినందించారు.





















## యువతకు స్ఫూర్తి నింపిన డ్రీమ్‌వాల్ చిత్ర మాలిక







# మహోన్నత సేవకు...
# సమున్నత సత్కారం..!

**దాతృత్వం చాటిన వారికి సముచిత గౌరవం**
**ఏయూపట్ల అభిమానం కురిపిస్తున్న డాక్టర ఏసుపాదం, యు.రామకృష్ణరాజు**



**ఏయూ న్యూస్, డిసెంబర్ :** మహోన్నత సేవలకు సమున్నత సత్కారం లభించింది. ఆంధ్రవిశ్వవిద్యాలయం పట్ల దాతృత్వాన్ని, అమ్మవంటి విశ్వవిద్యాలయం పట్ల ప్రేమను చాటుకున్న వ్యక్తులను ఏయూ ఘనంగా సత్కరించింది. ఏయూ పట్ల అభిమానం కురిపిస్తున్న మానవతా వాదులు, విశ్వవిద్యాల ప్రగతిని కాంక్షించే వ్యక్తులు డాక్టర్ ఏసుపాదం, యు.రామకృష్ణరాజులు . ఈ నెల 17న ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం వార్షిక సమావేశానికి హాజరైన ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు ఎన్.ఆర్ నారాయణ మూర్తి చేతుల మీదుగా వీరు ఘన సత్కారం అందుకున్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయానికి నగరం నడిబొడ్డున విశాఖలమైన ప్రాంగణం ఉంది. మధ్యలో విశ్వవిద్యాలయ విభాగాలు, హాస్టల్స్‌ను దశాబ్ధాల కాలం క్రితం నిర్మించారు. నగరం పెరుగుతున్న నేపథ్యంలో విశ్వవిద్యాలయం స్థలాలు విలువ పెరగడమే కాకుండా విద్యార్థులకు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా బధ్రపరచుకోవడం ఎంతో కీలకంగా మారింది.



విశ్వవిద్యాలయంలో ఉన్న పదుల ఎకరాల సమస్యాత్మక ప్రాంతాలలో వ్యర్థాలు, కలుపుమెక్కలు, తుప్పలు తొలగించి, ఆ ప్రాంతాన్ని మైదానంగా తీర్చిదిద్దడానికి దాదాపు రూ 9 కోట్ల వరకు ఖర్చువుతుందని ఏయూ ఇంజనీరింగ్ అధికారులు గతంలో నిర్ధారించారు. ప్రస్తుతం వర్సిటీ అంత ఖర్చుచేసే పరిస్థితి లేకపోవడంతో దాదాపు ఏడాది కాలంగా ఈ కార్యక్రమం కొంత వెనకబడిరది. పలు సందర్భాలలో దీని గురించి తెలుసుకున్న నగరానికి చెందిన మంచి మనసున్న మనుషులు ఇద్దరు నడుం బిగించారు. లక్షలాది మందికి జ్ఞాన బిక్షను పెట్టి వారి జీవితాలను సమున్నతంగా తీర్చిదిద్దే విశ్వ విద్యాలయానికి తమ రుణం తీర్చుకుంటామని ముందుకు వచ్చారు. కేవలం మాటలకు పరిమితం కాకుండా తమ పెద్ద మనసును కార్యరూపంలో చూపారు. విశ్వవిద్యాలయానికి రూపాయి ఖర్చు లేకుండా దాదాపు 73 ఎకరాల భూభాగాన్ని శుభ్రం చేసి వర్సిటీకి ఉపయుక్తంగా తీర్చిదిద్ది అందించారు.




## ప్రశాంత వాతావరణం కల్పించాలి....

ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న సువిశాలమైన ప్రాంగణాలలో వ్యర్థాలు, కలుపు మొక్కలు,. ముళ్లపొదళ్లతో దాదాపు మూడు దశాబ్ధాలుగా వర్సిటీకి తలనొప్పిగా, అసాంఘిక శక్తులకు నిలయాలుగా మారిపోయాయి. వీటిని శుభ్రం చేయాలని, విద్యార్థులకు ప్రశాంతమైన క్యాంపస్‌ను అందించాలనే ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఆశయానికి మేమున్నామంటూ ముందుకు వచ్చారు ఏయూ పాలక మండలి సభ్యులు డాక్టర్ ఏసుపాదం. తనసొంత ఖర్చులతో ఇంజనీరింగ్ కళాశాలలోని స్థలాన్ని శుభ్రం చేయడానికి ముందుకు వచ్చారు. వర్సిటీ నుంచి ఎటువంటి ఆర్థిక సహాయాన్ని కోరకుండా తమ సొంత ఖర్చులతో భారీ స్థాయిలో జేసీబీలు, డోజర్‌లు ఏర్పాటు చేసి విశ్వవిద్యాలయానికి చెందిన స్థలాన్ని పరిశుభ్రంగా, ఉపయుక్తంగా తీర్చిదిద్ది అందించారు.



## అమ్మవంటి విశ్వవిద్యాలయం....

విశ్వవిద్యాలయాన్ని మాతృమూర్తిగా భావించే మరో దాత యు.రామకృష్ణరాజు నేను సైతం అంటూ ఈ కార్యక్రమానికి తన వంతు సహకారం అందించడానికి సిద్ధమయ్యారు. తన సొంత ఖర్చులతో నెలల తరబడి పనిచేసి వేలాది లారీల మట్టిని తీసుకువచ్చి వర్సిటీలో ఉన్న భారీ గోతులను పూడ్చి, నిరుపయోగంగా, అసాంఘిక శక్తులకు నిలయంగా ఉన్న ప్రాంతాన్ని సుందర మైదానంగా తీర్చిదిద్ది, విశ్వవిద్యాలయానికి బహుమతిగా అందించారు. దీనికి ప్రతిఫలంగా వారు వర్సిటీ నుంచి ఏమీ ఆశించకపోవడం వారి మహోన్నత వ్యక్తిత్వానికి, దాతృత్వానికి మచ్చుతునక మాత్రమే. యు.రామకృష్ణ రాజు ఎల్లప్పుడూ చిరునవ్వుతో విశ్వవిద్యాలయానికి, విద్యార్థులకు ఉపయుక్తంగా నిలచే ఏ కార్యక్రమం తలపెట్టితా నేనున్నానంటూ ముందుంటున్నారు.

ఇటువంటి మంచి మనసు కలిగిన వ్యక్తులకు వర్సిటీ ఏమిచ్చి రుణం తీర్చుకోగలదు. వారి ఉన్నత వ్యక్తిత్వానికి, సేవా తత్పరతను గుర్తిస్తూ భారతీయ సాఫ్ట్‌వేర్ రంగానికి మేరుశిఖరంగా నిలుస్తున్న ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు ఎన్.ఆర్ నారాయణ మూర్తి చేతుల జిఎంఆర్ గ్రూప్ చైర్మన్ జి.ఎం.రావు సమక్షంలో వీరిరువురికీ సత్కరించి, సముచిత గౌరవాన్ని అందించింది ఏయూ అధికారుల బృందం. వారి సేవలకు సలాం.....

# డిగ్రీతోనే విద్యార్థి భవిష్యత్ ప్రారంభం

## డాక్టర్ వి.ఎస్ కృష్ణ కాలేజీలో స్నాతకోత్సవం

ఏయూ న్యూస్, డిసెంబర్ : డిగ్రీ పట్టా అందుకున్న తరువాత నుంచి విద్యార్థి భవిష్యత్ ప్రారంభం అవుతుందని రాష్ట్ర కళాశాలల విద్యా కమిషన్ పోలా భాస్కర్ న్నారు. శనివారం డాక్టర్ వి.ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలా భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విలువలతో మంచి స్థానాల్లో ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ విద్యతో పాటు సామాజిక సేవా బావాని అలవచుకోవాలని



చెప్పారు. ఏయూ వీసీ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ డిగ్రీ తరువాత విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం మంచి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత ప్రపంచానికి తగ్గట్టుగా స్కిల్స్ పెంచుకవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయబాబు, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, జోన్-1 ఆర్జేడీ సి. కృష్ణ, అధ్యాపకులు జయ, లలిత, విష్ణుమూర్తి, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.







# ఏయూలో జ్యోతిష్య శాస్త్రం బోధించాలి

## జ్యోతిష్య పండితుడు శివరామకృష్ణ




ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జోతిష్య శాస్త్రాన్ని అంశంగా బోధించాలని జ్యోతిష్య పండితులు లక్కోజు శివరామకృష్ణ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఉదయం ఆయన ఏయూ ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయులకు జ్యోతిష్య శాస్త్రం నిలుస్తుంది, దీనిని అధ్యయనం, అభ్యాసనం చేసి, విద్యగా విశ్వవిద్యాలయంలో కోర్సును ప్రారంభించాలని కోరారు. ఈ మేరకు వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి ఒక వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వీసీ స్పందిస్తూ ఈ దిశగా ఆలోచన చేస్తామని చెప్పారు. జ్యోతిష్యాస్త్రాన్ని ఆధారంగా చేసుకొని గతంలో తాను పలు సంఘటనలు జరుగుతాయని ముందస్తుగా చెప్పిన తర్వాత కాలంలో యధాతథంగా కొనసాగింపునకు వీసికి వివరించారు.

# జాగ్రఫీ శాస్త్ర పరిజ్ఞానం బహుళ ఉపయుక్తం

## ఐఐటీ ముంబాయి పూర్వ ఆచార్యులు ప్రొఫెసర్ కె.వి. సుబ్బారావు



ఏయూ న్యూస్, డిసెంబర్ : జాగ్రఫీ శాస్త్ర పరిజ్ఞానం బహుళ ఉపయుక్తంగా నిలుస్తుందని ఐఐటి ముంబాయి విశ్రాంత ఆచార్యులు కె.వి సుబ్బారావు అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ జాగ్రఫీ విభాగం గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏయూ జియాలజీ విభాగం పూర్వవిద్యార్థిగా తనకు ఏయూ జాగ్రఫీ విభాగంతో ఉన్న అనుబంధం, తన అభివృద్ధికి జాగ్రఫీ పరిజ్ఞానం ఎంతగానో ఉపయుక్తంగా నిలచిందని వివరించారు. ఈసందర్భంగా సదస్సు ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. విశిష్ట అతిథి జీవీఎంసీ కమీషనర్ పి.రాజ బాబు మాట్లాడుతూ విభాగ పూర్వవిద్యార్థిగా చదువుకున్న రోజులు, తనకు వృత్తిపరంగా ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించడానికి జాగ్రఫీ శాస్త్ర పరిజ్ఞానం దోహదపడుతున్న విధానం వివరించారు. ఇదే విభాగంలో విద్యార్థిగా అడుగిడి తాను ప్రభుత్వ ఉద్యోగం సాధించిన విధానం విద్యార్థులకు తెలయజేశారు. జాగ్రఫీ విభాగం వ్యవస్థాపన చేయడంలో కీలక భూమిక వహించిన ఆచార్య ఆర్.వైద్యనాథన్ మాట్లాడుతూ నేటి తరం ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా తమ ఆలోచనలను మార్పుచేసుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరాన్ని తెలియజేశారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తమ జ్ఞానాన్ని వృద్ధిచేసుకోవాల్సిన అవసరతను వివరించారు. ఆచార్య టి.వెంకట కృష్ణ మాట్లాడుతూ అతిథులను సదస్సుకు ఆహ్వానించారు. విభాగాధిపతి ఆచార్య పి.సునీత గత 50 సంవత్సరాలుగా జాగ్రఫీ విభాగం సాధించిన ప్రగతి నివేదికను సమర్పించారు. కార్యక్రమంలో అచార్య అనూజ టిగ్గ, ఆచార్య కె.ఎన్ ఫృద్వీరాజు, డాక్టర్ రాఘవ స్వామి, డాక్టర్ పి.వి.ఎస్.పి ప్రసాద్, డాక్టర్ కె.బి మహాలక్ష్మి, డాక్టర్ ఏ.వి రమణి, డాక్టర్ టి.ప్రసాద్, డాక్టర్ డేవిడ్ బెండి(యుఎస్ఏ), డాక్టర్ సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బయో కెమిస్ట్రీ విభాగంలో ఒక రోజు సదస్సు




ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం బయోకెమిస్ట్రీ విభాగం, ఇమ్యూన్లాజికల్ సొసైటీ సంయుక్తంగా డిసెంబర్ 16న ఒక రోజు సదస్సు నిర్వహించారు. ఏయూ టీఎల్ ఎన్ సభా మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్యాన్సర్ వ్యాధి చికిత్స విధానంలో రోగనిరోధక వ్యవస్థ అనే అంశంపై ఈ సదస్సు నిర్వహించారు. .సదస్సుకు ఏయూ రిజిస్ట్రార్ వి.కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని సదస్సు ప్రారంభించారు. సదస్సులో భాగంగా క్యాన్సర్ వ్యాధి - చికిత్స, రోగనిరోధక వ్యవస్థ, క్యాన్సర్ వ్యాక్సిన్ అభివృద్ధి తదితర అంశాలపై అతిథులు ప్రసంగించారు. కార్యక్రమంలో ఇండియన్ ఇమ్యునాలజీ అధ్యక్షుడు డి ఎన్ రావు, ఏయూ సెన్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె. .శ్రీనివాసరావు, ఆంధ్రప్రదే శ్ ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్ ఉదయభాస్కర్, సదస్సు నిర్వాహకులు ఆచార్య టి రాఘవరావు, ఆచార్య డాక్టర్ వి. సుభాషినిదేవి తదితరులు సదస్సును ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో పూసర్లఅపరంజి, విభాగ ఆచార్యులు పరిశోధకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రత్యేకసంచికను ఏయూ రిజిస్ట్రార్ వి. కృష్ణమోహన్ విడుదల చేశారు. .

# అత్యుత్తమ పారిశ్రామికవేత్తలుగా రాణించిన వారికి ఏయూ ఆశీస్సులు : ఆచార్య మోహన్ వెంకట్రామ్

ఏయూ న్యూస్ డిసెంబర్, పూర్వవిద్యార్థులు మేదస్సుతోపాటు అత్యుత్తమ పారిశ్రామిక వేత్తలుగా రాణించిన వారందరికి ఆంధ్రవిశ్వవిద్యాలయం సరస్వతీ దేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ఏయూ పూర్వవిద్యార్థి సంఘం జనరల్ సెక్రటరీ ఆచార్య మోహన్ వెంట్రామ్ పేర్కొన్నారు. శనివారం ఏయూ కన్వన్సన్ సెంటర్‌లో పూర్వవిద్యార్థుల వార్షికోత్సవం ఎఎఎ లో ఆయన గత ఏడాది నుంచి నేటి వరకు జరిగిన అభివృద్ది కార్యక్రమాలపై నివేధిక ముందు పలు వురు వక్తల గురించి తెలియజేసారు. ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ జి.ఎం రావు, పూర్వవిద్యార్థి మేధస్సు అత్యుత్తమ పారిశ్రామికవేత్తగా పేరు సాదించారన్నారు. చీఫ్‌గెస్ట్ ఇన్‌ఫోసిస్ వ్యవస్థాపకులు, ఎన్.ఆర్ నారాయణమూర్తి, అవంతి ఫీడ్స్ లిమిటెడ్ సిఎండి కెఫె[illegible] దాతృత్వానికి ప్రసిద్ది చెందిన ప్రము[illegible] పారిశ్రామికవేత్త, అల్లూరి[illegible] ఇంధ్రకుమార్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత, డైనమిక్ వైస్ ఛాన్సలర్, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, ఇతర ప్రముఖు లుకు అభినందనలు తెలిపారు. పూర్వవిద్యార్థుల సంఘం ద్వారా పలు కార్యక్ర మాలు నిర్వహించడం జరుగుతుందని, భవనసుముదాయాలు నిర్మాణాలు, నాడు నేడులో హాస్టల్స్ రిన్నోవేషన్స్ జరుగుతుందని పేర్కొన్నారు. ఎఎఎ 2005 లో సోసైటిల



[illegible]ట్టం కింద ఏర్పాటు చేసామని, వ్యవస్థాపక [illegible]ర్మన్ డాక్టర్ జి.ఎం. రావు జిఎంఆర్ [illegible]స్మార్ట్ సెమినార్ హాల్, జిఎంఆర్ మల్టీ [illegible]పర్పస్ హాల్ తో క్యాంపస్ లో అత్యాదునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసామన్నారు. ప్రపం వ్యాప్తంగా ఉన్నా పూర్వవిద్యార్థులతో కనెక్ట అవ్వడానికి వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడానికి వారి విజయాలను జరుపు కోవడానికి గ్లోబల్ ప్లాట్ ఫారమ్ అభివృద్ధి చేయబడిందన్నారు. ప్రపంచంలో ఏప్రాంతం నుంచైనా ఎయూ పూర్వ విద్యార్థులు సభ్యత్వం కోస్ ఆన్ లైన్ నమోదు చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ప్రొఫెసనల్ నెట్ వర్క ఏర్పాటు, బ్యాచ్ మేట్‌లతో కనెక్ట అయ్యే విధంగా ప్లాట్ ఫారమ్ కనెక్ట్ చేయడం జరుగుతుందన్నారు. ఏయూ లో సతాబ్ది మహెూత్సవ్ జరిపేందుకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారని, యుఎస్ఎ, యుకె, ఇథియోపియా, నేపాల్ విదేశాల్లో ప్రారంబించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు పూర్వ విద్యార్థుల సమాచారాన్ని కలిగి ఉన్న సావనీర్ ను తీసుకురావడం జరిగిందని, ఈ ఏడాదిలో నాల్గు సార్లు సమావేశాలు నిర్వహించామన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలేజ్ ఆఫ్ లా ఆచార్య సుమిత్రా పరిశోధకులు శ్రీపాద మూడు లక్షల విరాళం ఇచ్చారన్నారు. 2025-26 మధ్యకాలంలో ఏయూ శతాబ్ది మహౌత్సవం ఆదర్శప్రాయంగా నిర్వహించేందుకు శక్తిని అందించాలన్నారు.

# ఆపుస్మా ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎన్‌రిచ్‌మెంట్ ప్రోగ్రాం





ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ& మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (అపుస్మా) విశాఖ జిల్లా కార్యవర్గం డిసెంబర్ 10న ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని కట్టమంచి రామలింగారెడ్డి కాన్వొకేషన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థుఉలను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడంలో చదువు ఆవశ్యకతను వివరించారు. మరో విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా ఉపవిద్యాశాఖాధికారి ఎ. శంకర్రావు మాట్లాడుతూ పరీక్షల విషయంలో టెన్షన్ అవసరం లేదని, మనసు ప్రశాంతంగా ఉంచుకొని చదవాలని సూచించారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు అన్వర్ తన ప్రసంగంతో యువతను ఉత్తేజపరిచారు. వివిధ సబ్జెక్టులకు సంబంధించిన రిసోర్స్ పర్సన్స్‌తో విద్యార్థుల సందేహాలకు నివృత్తి చేశారు. అపుస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్ శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కోశాధికారి ఎం.వి.రావు, జిల్లా కార్యదర్శి జి. శేషగిరిరిరావు, సూరిబాబు, డాక్టర్ ఎస్‌కె ఖాసీం, పరుశరాం, బి.కృష్ణ, శంకకర్రావు నాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి 6౯ కళాశాలల నుండి సుమారు 3వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. సంఘం కరస్పాండెంట్, ఉపాధ్యాయులు రక్తదానం చేశారు.

# బయో కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో బయో కెమికా 2కె22





ఏయూ న్యూస్, డిసెంబర్ : డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోకెమిస్ట్రీ, ఆంధ్రా యూనివర్సిటీలో బయోకెమికా 2కె22 అనే పేరుతో రెండు రోజుల సైన్స్ ఫెస్ట్ ని నిర్వహించారు. ఈ సదస్సు ముగింపు కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ హాజరయ్యారు. సైన్స్ డిపార్ట్‌మెంట్ విద్యార్థులు సబ్జెక్ట్‌తో పాటు, సాఫ్ట్ స్కిల్స్ , లీడర్‌షిప్ స్కిల్స్ వంటివి తప్పనిసరిగా నేర్చు కోవాలని, వారిలో ఆత్మవిశ్వాసం ఉండాలని సూచించారు. శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు జ్ఞాపికలు, ప్రశంశా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి అనుబంధ కళాశాలలు, సైన్స్ డిపార్ట్‌మెంట్ విద్యార్థులు, స్కాలర్లు, అధ్యాపకులు హాజరయ్యారు. అనంతరం రిజిస్ట్రార్ వి. కృష్ణమోహన్‌ను డిపార్ట్‌మెంట్ అధ్యాపకులు సన్మానించారు.

# సవాళ్లను స్వీకరించే సామర్థ్యం యువతలో పెంపొందాలి

## ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్ హెచ్‌ఆర్డీసీ కేంద్రంలో ప్రారంభమైన ఐదురోజుల నైపుణ్య శిక్షణ తరగతులు



ఏయూ న్యూస్, డిసెంబర్ : భవిష్యత్ సవాళ్లను స్వీకరించి తదనగుణంగా తమసామర్థ్యాలతో వాటికి పరిష్కారాలు చూపే దిశగా యువతను తీర్చిదిద్దాలని ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ అన్నారు. డిసెంబర్ 14న ఏయు మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో కమిషనర్ ఆప్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐదురోజుల నైపుణ్య శిక్షణతరగతులను ఆయన ప్రారంభించారు. ఇన్సూరెన్స్ ప్రమోషన్ అంశంపై కామర్స్ మేనేజిమెంట్ అధ్యాపకులకు ఈ ఐదురోజుల శిక్షణ అందిస్తున్నారు. ఈసందర్భంగా రిజిస్ట్రార్ కృష్ణమోహన్ మాట్లాడుతూ సమాజానికి అవసరమైన మానవ వనరులుగా యువతను తీర్చిదిద్దే బాధ్యత అధ్యాపకులపై ఉంటుందన్నారు. ఈ శిక్షణా తరగతులు అధ్యాపకుల జ్ఞానాన్ని పెంపొందించడానికి నూతన జ్ఞానాన్ని జోడించడానికి ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. అధ్యాపకులకు నిరంతర అధ్యయనం, అభ్యాసం ఎంతోఅవసరమని సూచించారు. నూతన విద్యా విధానం లో విలువలతో కూడిన విద్యను భాగంచేయాలని సూచించారని దీనిని సమర్థవంతంగా అమలుచేయాల్సిన బాధ్యత అధ్యాపక వర్గంపై ఉందన్నారు. భవిష్యత్తులో యంత్రాలతో పోటీ పడవలసిన రోజులు వస్తున్నాయని దీనిక అనుగుణంగా యువతలోనైపుణ్యాలనుపెంపొందించాలనిసూచించారు.

పాలకమండలి సభ్యులు గిరిజా అగస్టస్ మాట్లాడుతూ మంచి సమాజాన్ని నిర్మించడంలో అధ్యాపకులు తమ ఆలోచనలను, మేధస్సును ఉపయోగించాలని కోరారు. నేటిసమాజంలో మానవత్వంతో నడుచుకోవడం, విలువలను కలిగి ఉండడం ఎంతో ఆవశ్యకమని సూచించారు.

ఏయూ మానవవనరుల అభివృద్ధికేంద్రం సంచాలకులు ఆచార్య ఎన్‌ఏడీ పాల్ మాట్లాడుతూ కాలానుగుణంగా విభిన్నశాస్త్ర అంశాలపై అధ్యాపకులకు నైపుణ్య, పునఃశ్చరణ తరగతులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ వి.ఎస్. కృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయబాబు, డాక్టర్ రాజ్‌కుమార్, మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్, డాక్టర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. శిక్షణ తరగతులకు ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన 50 మంది అధ్యాపకులు హాజరయ్యారు.



# విలువల వ్యవస్థ నిర్మాణంలో పూర్వ విద్యార్థులు భాగం కావాలి

## ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశంలో వీసీ పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఏయూ న్యూస్, డిసెంబర్ :ఆంధ్రవిశ్వవిద్యాలయంలో విలువల వ్యవస్థ నిర్మాణంలో పూర్వవిద్యార్థులు భాగం కావాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పూర్వవిద్యార్థుల వార్షిక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ నేటి తరానికి విలువలను సంపదగా అందించాల్సిన అవసరం ఉందని, ఈ బాధ్యతను పూర్వవిద్యార్థులు స్వీకరించాలని సూచించారు. క్రమశిక్షణను విశ్వవిద్యాలయంలో పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ఉన్నత స్థానాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ జ్ఞానాన్ని, వృత్తిపరమైన అనుభవాన్ని ప్రస్తుతం విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యశిస్తున్న విద్యార్థులకు అందించాలని ఆహ్వానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ప్రోత్సాహంతో విద్యార్థులను ఉపాధిని పొందే స్థాయి నుంచి ఉపాధిని కల్పన చేసే దిశగా నడిపించడానికి స్టార్టప్, ఇంక్యుబేషన్ కేంద్రాలను నెలకొల్పడం జరుగుతోందన్నారు. ఇంజనీరింగ్ కళాశాల పూర్వవిద్యార్థులు నిర్మిస్తున్న నూతన హాస్టల్ భవనాన్ని 2023 ఏప్రియల్‌లో ప్రారంభించడం జరుగుతుందన్నారు.

రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అభివృద్ధిలో పూర్వవిద్యార్థులు భాగం కావాలని కోరారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రస్తుతం 14 బ్రాంచిలతో 7వేల మందికిపైగా విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యను అభ్యశిస్తున్నారన్నారు. పూర్వవిద్యార్థులు తాము చదువుకున్న కళాశాలకు అందిస్తున్న సహకారం నిరుపమానమన్నారు.కార్యక్రమంలో బిందు మోహన్, టి.హనుమంత రావు, డి.రఘునాథ రెడ్డి, బి.బ్రాహ్మణయ్య తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థుల సంఘం అద్యక్షుడు జి.తిరుమల రావు, కార్యదర్శి పి.మల్లికార్జున రావు, కోశాధికారి ఏ.ఆర్ నౌషద్ తదిరతులు పాల్గొన్నారు.

# 21న ప్రస్థాన్ 2కె22 నిర్వహణ

## పోస్టర్ ఆవిష్కరించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి



ఏయూ న్యూస్, డిసెంబర్ : డిసెంబర్ 21న ప్రస్థాన్ 2కె22 నిర్వహించనున్నట్లు ఆదిత్య బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.సి.హెచ్ కిషోర్‌బాబు తెలిపారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో ప్రస్థాన్ 2కె22 జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ ఈవెంట్‌కు సంభందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి వస్తున్న వివిధ విద్యా సంస్థలో బి.బి.ఎ, ఎం.బి.ఎ చదువుతున్న విద్యార్థులు ఈ ప్రస్థాన్ 2కె22లో పాల్గొంటారన్నారు. ఈ ఈవెంట్‌ను డాబాగార్డెన్స్‌లోని అల్లూరి సీతారామారాజు విజ్ఞాన కేంద్రంలో డిసెంబర్21న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీక్షా, హ్రిద్యా, డైజిమర్, లాంటి ఎన్నో అకాడమిక్, నాన్ అకాడమిక్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కిషోర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. రామకృష్ణరెడ్డి, డాక్టర్ జయ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏయూ లుక్స్

Dec 11-17, 2022

# ముగిసిన అంతర కళాశాలల బాస్కెట్ బాల్ పోటీలు



ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం సిల్వర్ జూబ్లీ క్రీడా మైధానంలో అంతర కళాశాలల పురుషుల బాస్కెట్ బాల్ పోటీలు డిసెంబర్ 13తో ముగిసాయి. ఈ కార్యక్రమానికి ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ ముఖ్య అథితిగా పాల్గోని క్రీడాకారు లకు బహుమతి ప్రదానం చేసారు. ప్రథమ స్థానం ఏయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ పురుషుల జట్టు కైవశం చేసుకోగా ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఎవిఎన్ కళాశాల జట్టు, డాక్టర్ ఎల్ బి కళాశాల జట్టు నిల్చాయి. ఈసందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ఉండాలని, గెలుపు, ఓటములు సహజమన్నారు. ఈ సారి విజయం లేకపోయినా వచ్చే సారి విజేతలుగా నిల్చే విధంగా శిక్షణ పోందాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి క్రీడాకారులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, క్రీడాకారులు వినియోగించు కోవాలన్నారు. క్రీడల్లో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్ మాట్లాడుతూ ఏయూ ఫరిది ,లో వివిధ డిగ్రీ కళాశాలల క్రీడాజట్లు పాల్గోన్నా యని. రెండు రోజులు పాటు జరిగిన ఈ పోటీల్లో అన్ని జట్లు చాలా బాగా ఆడాయన్నారు. ప్రతిభ గల క్రీడాకారులను ఏయూ పురుషుల బాస్కెట్ బాల్ జట్టుకు ఎంపిక చేస్తారన్నారు. ఏయూ ఇంజనీరిం గ్ కళాశాల లెక్చరర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వాసుదేవ రాజు, డాక్టర్ వి.ఎస్. కృష్ణా కళాశాల లెక్చరర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వి. సంద్యారాణి, డాక్టర్ ఎల్ బి కళాశాల వ్యాయా మ విద్యా విభాగం హెడ్ డాక్టర్ వై. శ్రీనివాసరావు, ఎవిఎన్ కళాశాల పిడి గోపికృష్ణ, కోచ్ లు బి. రామయ్య, రామచందర్, పిడి దుర్గాభవాణ పాల్గొన్నారు.

# ఏయూ చదరంగం క్రీడాకారులను అభినందనలు



ఏయూ న్యూస్, డిసెంబర్ : ఏయూ వ్యాయామ విద్యా విభాగం జిమ్నాజియంలో ఏయూ మహిళల చదరంగం జట్టు ఎంపిక జరిగింది. వివిధ కళాశాలల నుంచి చదరంగం క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారిని ఎంపిక చేస్తామన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ తరపున సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ చదరంగం పోటీల్లో పాల్గొంటారని ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన చదరంగం క్రీడాకారులను అభినందించారు. ఈ పోటీలు బెంగళూరులో ఇ.వి.ఎ యూనిర్సిటీలో డిసెంబర్ 15 నుంచి 18 వరకూ సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలు జరుగుతాయని తెలపారు. ఈ కార్యక్రమంలో ఐఐపిఇ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.







# ఉత్సాహంగా హ్యాండ్‌బాల్ పోటీలు

ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంటర్ కాలిజిట్ పురుషుల,మహిళల హ్యాండ్ బాల్ పోటీలు ఇందిరా ప్రియదర్శిణి స్టేడియంలో జరిగాయి. ఎవిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ సింహాద్రి నాయుడు, ఏయూ వ్యాయామ విద్యా విబాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ పాల్గోని పోటీలను ప్రారంబించారు.పురుషుల హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రధమ స్థానంలో ఎవిఎన్ కళాశాల, ద్వితీయ స్థానంలో ప్రగతి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల, తృతీయ స్థానంలో జివిపి కాలేజ్ నిల్చింది. మహిళల విభాగం హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రధమ స్థానంలో ఎవిఎన్ కళాశాల, ద్వితీయ స్థానంలో ప్రగతి ఫిజికల్ ఎడ్యుకేషన్,కోత్తవలసి, విజయనగరం, మూడవ స్థానంలో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలు నిల్చాయి. ఈ కార్యక్రమంలో హ్యాండ్ బాల్ కోచ్ సురేష్, పిడి ప్రవీణ్, డాక్టర్ ఎల్‌బి కళాశాల వ్యాయామ విద్యావిబాగం హెడ్ డాక్టర్ వై. శ్రీనివాసరావు, ఐఐపిఇ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు ఎవిఎన్ కళాశాల పిడి గోపికృష్ణ, విఎస్ కృష్ణాకళాశాల లెక్చరర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టరే వి. సంధ్యారాణి, సంధ్యాతదితరులు పాల్గోన్నారు.







# యూనివర్శిటి పెన్సింగ్ జట్టు ఎంపిక



ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటికి వెళ్లే పెన్సింగ్ జట్టు ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచ్యా ఎన్ విజయమోహన్ పెన్సింగ్ మహిళల, పురుషుల జట్టును ప్రకటించారు. తైక్వాండో, ఎంపికలు ఏయూ జిమ్నాజియంలో నిర్వహించారు. తైక్వాండో జట్టులో ఎంపికయిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.డాక్టర్ యుగందర్, డాక్టర్ వాసుదేవారాజు, స్కాలర్ ధిలీప్ కోచ్ పాల్గోన్నారు.

# ఎంపీఈడీ విద్యార్థులకు స్వాగతం

## అభినందించిన డైరెక్టర్ ఆచార్య ఎన్ విజయమోహన్

ఏయూ న్యూస్, డిసెంబర్ :ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రధమ సంవత్సరం ఎంపిఇడి విద్యార్థులకు ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఆచార్య ఎన్ విజయమోహన్ ను కలిసి విద్యార్థులు మొక్కను ఇచ్చి అభినందనలు తెలిపారు. పిజి కౌన్సి లింగ్ లో 29 మంది ఎంపిఇడి విద్యార్థులు అడ్మిషన్ లబిచింది. ఈసందర్భం గా ఏయూ వ్యాయామ విద్యా విబాగం డైరెక్టర్ ఆచార్య ఎన్ విజయమోహన్ మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయం లో అడ్మిషన్ రావడం అదృష్టంగా తెలిపారు. గ్లోబల్ యూనివర్శిటిగా పేరు గాంచిన ఆంధ్రాయూనివర్శిటిలో విద్యార్థులు ప్రతిభావంతులుగా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్యా విభాగం పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ వాసుదేవరాజు,ప్రకాష్ తదితరులు పాలోన్నారు.



Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422